# అందెల రవమిది పదములదా..

**చిత్రం: స్వర్ణ కమలం (1988)**

**పాడినవారు: S P బాలు, వాణి జయరాం**

**గీత రచయిత: సిరివెన్నెల**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుదేవోమహేశ్వరః

గురుర్సాక్షాత్ పరబ్రహ్మ, గురుర్సాక్షాత్ పరబ్రహ్మ..

తస్మై శ్రీ గురవే నమః!!

అతడు: ఓం.. నమో నమో నమః శివాయ..

ఆమె: మంగళ ప్రదాయ గోతురంగ తే నమః శివాయ..

గంగయాతరంగి తోత్తమాంగ తే నమః శివాయ..

అతడు: ఓం.. నమో నమో నమః శివాయ..

ఆమె: శూలినే నమో నమః కపాలినే నమః శివాయ..

పాలినే విరంచి తుండమాలినే నమః శివాయ..

ఆమె: అందెల రవమిది పదములదా?? ఆ అ ఆ.. ఆ అ ఆ..

అందెల రవమిది పదములదా?? అంబరమంటిన హృదయముదా??

అందెల రవమిది పదములదా?? అంబరమంటిన హృదయముదా??

అమృత గానమిది పెదవులదా?? అమితానందపు ఎద సడిదా??

**అతడు:** సాగిన సాధన సార్థకమందగ, యోగ బలముగా యాగ ఫలముగా..

సాగిన సాధన సార్థకమందగ, యోగ బలముగా యాగ ఫలముగా..

బ్రతుకు ప్రణవమై మ్రోగుకదా!!

**ఆమె:** అందెల రవమిది పదములదా??

## చరణం 1:

**ఆమె:** మువ్వలు ఉరుముల సవ్వడులై, మెలికలు మెరుపుల మెలకువలై..

మువ్వలు ఉరుముల సవ్వడులై, మెలికలు మెరుపుల మెలకువలై..

మేను హర్ష వర్ష మేఘమై.. ఆ అ ఆ ఆ అ ఆ..

వేణి విసురు వాయువేగమై.. అ అ, అ అ..

**అతడు:** అంగ భంగిమలు గంగ పొంగులై, హావ భావములు నింగి రంగులై..

లాస్యం సాగే లీల.. రసఝరులు జాలువారేలా!!

**ఆమె:** జంగమమై జడమాడగా,

**అతడు:** జలపాత గీతముల తోడుగా..

**అ, ఆ:** పర్వతాలు ప్రసరించిన పచ్చని ప్రకృతి ఆకృతి పార్వతి కాగా!!

**ఆమె:** అందెల రవమిది పదములదా??

## చరణం 2:

**అతడు:** నయన తేజమే నకారమై..

మనో నిశ్చయం మకారమై..

శ్వాస చలనమే శికారమై..

వాంఛితార్థమే వకారమై..

యోచన సకలము యకారమై..

నాదం నకారం, మంత్రం మకారం, శ్రోత్రం శికారం, వేదం వకారం, యజ్ఞం యకారం..

ఓం నమః శివాయ!!

**ఆమె:** భావమె భవునకు భావ్యము కాగా..

భరతమె నిరతము భాగ్యము కాదా..

**అతడు:** సుహిల గిరులు కరిగేలా.. తాండవ మాడే వేళ..

**ఆమె:** ప్రాణ పంచమమే పంచాక్షరిగా, పరమ పదము ప్రకటించగా..

ఖగోళాలు పదకింకుణులై పది దిక్కుల ధూర్జటి ఆర్భటి రేగా!!

**ఆమె:** అందెల రవమిది పదములదా?? అంబరమంటిన హృదయముదా??

అమృత గానమిది పెదవులదా?? అమితానందపు ఎద సడిదా??

అందెల రవమిది పదములదా!!